APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక

Voice of Truth

ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక : 134 | పేజీలు : 04 వెల రూ. 2/- | గురువారం 09-07-2026

PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 134 | PAGES : 04 PRICE : 2 | THURSDAY 09 JULY 2026



విలేకరులు కావలెను

స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు

కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి, వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు మండల రిపోర్టర్స్ కావలెను.

స్ఫూర్తి పత్రిక Voice of Truth

గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.

ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు. కొత్త వారికి అవకాశం కలదు.

ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.




## ఏపీలో ఫుట్‌వేర్ హబ్‌కు అడుగులు

- బుసాన్‌లో హ్వాసంగ్ ప్రతినిధులతో లోకేశ్ భేటీ
- కుప్పంలో ఇంటిగ్రేటెడ్ ఫుట్‌వేర్ క్లస్టర్ ప్రతిపాదన
- ఏపీలో ఆర్అండ్‌డీ, ఇన్నోవేషన్ సెంటర్ కోరిన మంత్రి
- కుప్పంలో రూ.900 కోట్ల ప్లాంట్‌ను గుర్తు చేసిన హ్వాసంగ్
- ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని కంపెనీ హామీ

**అమరావతి :** దక్షిణ కొరియా పర్యటనలో ఉన్న రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్.. ప్రముఖ హ్వాసంగ్ గ్రూప్ ఉన్నతస్థాయి ప్రతినిధులతో బుసాన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ఫుట్‌వేర్ తయారీ రంగాన్ని మరింత విస్తరించేలా పలు కీలక ప్రతిపాదనలు చేశారు.కుప్పంలో హ్వాసంగ్ ఫుట్‌వేర్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చినందుకు కంపెనీ ప్రతినిధులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. అదే ప్రాంతంలో - మిగతా 2 లో

## బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం తీపి కబురు

- హాస్టళ్లు, గురుకులాల మెస్ ఛార్జీల పెంపు
- ప్రస్తుతం ఇస్తున్న మెస్ ఛార్జీలను 10 శాతం పెంచుతూ సీఎం నిర్ణయం
- ఎంజేపీ పాఠశాలల శాశ్వత భవనాలకు రూ.500 కోట్లు మంజూరుకు ఆమోదం
- సంక్షేమ శాఖలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



**అమరావతి :** బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. ప్రభుత్వ వసతిగృహాలు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు చెల్లించే డైట్ ఛార్జీలను 10 శాతం పెంచాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఇస్తున్న డైట్ ఛార్జీల్లో 10 శాతం పెంచాలని ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.రాష్ట్ర సచివాలయంలో సంక్షేమ శాఖలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సందర్భంగా విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంచాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని, వచ్చే ఏడాది నుంచి పెంచుదామని ఆర్థిక శాఖ అధికారులు సూచించినా, ఈ ఏడాది రెండో త్రైమాసికం నుంచే డైట్ ఛార్జీల పెంపు వర్తింపజేయాలని సీఎం స్పష్టం చేశారు. బలహీనవర్గాల విద్యార్థుల కోసం డైట్ ఛార్జీలు పెంచాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల జీవితాల్లో విద్య ద్వారానే మార్పు వస్తుందని తెలిపారు. దీనికి తగినట్టుగానే వారికి అన్ని రకాల అవకాశాలు కల్పించాలన్నారు.మెరుగైన విద్య, మౌలిక సదుపాయాలతో పాటు పౌష్టికాహారాన్ని అందించాల్సిన అవసరం ఉందని సీఎం చంద్ర బాబు అభిప్రాయపడ్డారు. - మిగతా 2 లో

## నాన్నా.. మీరే నా స్ఫూర్తి



- తన తండ్రి జయంతి సందర్భంగా నివాళి అర్పించిన జగన్, విజయమ్మ
- తన తండ్రి ఆశీస్సులే తన ధైర్యం అంటూ ట్వీట్
- మిస్ యూ నాన్నా అంటూ భావోద్వేగం
- వైఎస్సార్ జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించిన వైసీపీ శ్రేణులు
- హాజరైన వైసీపీ నేతలు, అభిమానులు

**అమరావతి :** దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి 77వ జయంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద వైసీపీ అధినేత జగన్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళు లర్పించారు. “మీరే నా స్ఫూర్తి.. మీ ఆశీస్సులే నా ధైర్యం.. మిస్ యూ నాన్నా” అంటూ జగన్ భావోద్వేగంతో కూడిన ట్వీట్ చేశారు. వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న ఫొటోలను పంచ ుకున్నారు.తెలుగు రాష్ట్రాల్లో - మిగతా 2 లో

## మోదీకి ఇండోనేషియా మరో అరుదైన గౌరవం




- ఇండోనేషియా నుంచి మోదీకి ఐదు యుద్ధ విమానాల ఎస్కార్ట్
- 3 రోజుల పర్యటన ముగించుకుని ఆస్ట్రేలియాకు బయలుదేరిన ప్రధాని
- విమానాశ్రయంలో అధ్యక్షుడు ప్రబోవో స్వయంగా వీడ్కోలు
- రక్షణ, సాంకేతిక రంగాల్లో కొత్త సహకారానికి మార్గం
- ఇండోనేషియా మోదీ కృతజ్ఞతలు

## ఇరాన్‌పై మరోసారి దాడి చేస్తాం.. ట్రంప్ సంచలన ప్రకటన




- గత రాత్రి ఇరాన్‌పై భారీ దాడులు నిర్వహించామన్న ట్రంప్
- అవసరమైతే అదే తరహాలో దాడులు చేస్తామని హెచ్చరిక
- ఇరాన్ తీరుతెన్నులు మారకపోవడమే కారణమని వివరణ
- టర్కీలో నాటో సదస్సు లో మీడియాతో మాట్లాడిన అధ్యక్షుడు

## వైఎస్సార్ కు మరణం లేదు

- ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల
- తన తండ్రి జయంతి సందర్భంగా నివాళి అర్పించిన షర్మిల
- వైఎస్ అమలు చేసిన పథకాలు ప్రతి గడపకు అందాయని ప్రశంస
- ఆయన మరణం తట్టుకోలేక 700 మంది ఆయనతో పాటే వెళ్లిపోయారని వ్యాఖ్య




**అమరావతి :** తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... 'వైఎస్సార్ లెజెండరీ లీడర్. ఆయనకు మరణం లేదు' అని షర్మిల అన్నారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా కేవలం 5 ఏళ్లు మాత్రమే పని - మిగతా 2 లో

## కుండపోత వర్షం ఢిల్లీలో కుప్పకూలిన నాలుగంతస్తుల భవనం

- శిథిలాల కింద కొందరు చిక్కుకొని ఉంటారని భావిస్తున్న అధికారులు
- సహాయక చర్యలు చేపట్టిన అగ్నిమాపక, పోలీసు బృందాలు
- ప్రమాద సమయంలో భవనంలో కొనసాగుతున్న నిర్మాణ పనులు




## వివరణ ఎందుకు ఇస్తా?



- కొండా సురేఖ ఫిర్యాదుపై తీవ్రంగా స్పందించిన కడియం
- తన దేవాదాయ శాఖలో శ్రీహరి సమీక్ష నిర్వహించారంటూ సురేఖ ఫిర్యాదు
- చర్యలు తీసుకోవాలంటూ రేవంత్ ను కోరిన వైనం
- తానెప్పుడూ ప్రోటోకాల్‌కు లోబడే పని చేస్తానన్న శ్రీహరి
- అధికారులతో తాను సమీక్ష నిర్వహించలేదని వెల్లడి

**హైదరాబాద్ :** తనకు చెందిన దేవాదాయ శాఖ అధికారులతో అధికారిక సమీక్ష నిర్వహించారంటూ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి కొండా సురేఖ ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. కడియం శ్రీహరిని వివరణ కోరాలని... విచారణ - మిగతా 2 లో

### నాకు మంత్రి పదవి ఇవ్వండి..

## నీళ్లు తెచ్చి చూపిస్తా



- బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు సవాల్
- మూడు నెలలు మంత్రి పదవి ఇస్తే కాళేశ్వరం నీళ్లు తెస్తానన్న హరీశ్
- విఫలమైతే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని ప్రకటన
- తుమ్మిడిహట్టి ప్రాజెక్టులో కాంగ్రెస్ అవినీతికి పాల్పడిందని ఆరోపణ

**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్ విసిరారు. తనకు మూడు నెలల పాటు నీటిపారుదల శాఖ బాధ్యతలు అప్పగిస్తే, కన్నెపల్లి పంపుహౌస్ - మిగతా 2 లో

## ‘మీరు ఇవ్వలేదు.. మేమే కొట్లాడి తెచ్చుకున్నాం’

- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- తాడిచెర్ల-2 బొగ్గు గనులను వేలం లేకుండానే సింగరేణి సంస్థకు కేటాయించిన కేంద్రం
- అనుమతి ఇవ్వడం సంతోషకరమని వెల్లడించిన ఉపముఖ్యమంత్రి
- గోదావరి బెల్ట్ కోల్ బ్లాక్‌లను వేలం లేకుండా సింగరేణికి ఇవ్వాలని విజ్ఞప్తి
- యూపీఏ హయాంలోనే తాడిచర్ల-2ను సింగరేణికి కేంద్రం కేటాయించిందని వెల్లడి



**హైదరాబాద్ :** సింగరేణికి తాడిచర్ల-2 కేటాయింపు సంతోషకరమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వాస్తవాలను మరుగునపరిచి తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. 2013లో సింగరేణికి కేంద్ర ప్రభుత్వం లేఖ రాసిందని గుర్తు చేశారు. యూపీఏ హయాంలోనే తాడిచర్ల-2ను సింగరేణికి కేంద్రం కేటాయి ంచిందని వెల్లడించారు. తాడిచెర్ల-2 బొగ్గు గనులను వేలం లేకుండానే సింగరేణి సంస్థకు కేటాయించినట్లు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో భట్టి విక్రమార్క ఈ విధంగా వ్యాఖ్యానించారు.గిరిజన ప్రాంతాల్లోని బొగ్గును ప్రభుత్వ సంస్థలు తప్ప మరొకరు చేయకూడదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి - మిగతా 2 లో

# రాయితీ స్ప్రే పంపులను సద్వినియోగం చేసుకోవాలి

- రైతులకు 50 శాతం సబ్సిడీతో స్ప్రే పంపుల పంపిణీ
- రైతుల ఖర్చు తగ్గించేందుకు అక్షిత చారిటబుల్ ట్రస్ట్ ముందడుగు
- వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపిన టీడీపీ నేతలు.



దేవనకొండ, జూలై 08 (స్ఫూర్తి పత్రిక): రైతుల సాగు వ్యయాన్ని తగ్గించి, ఆధునిక వ్యవసాయ పరికరాలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో అక్షిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 50 శాతం రాయితీపై స్ప్రే పంపులను రైతులకు పంపిణీ చేశారు. దేవనకొండ మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకుడు లికప్పట్రాళ్ల మల్లికార్జున, యువ నాయకుడు లిలిసురేంద్ర నాయుడులి ముఖ్య అతిథులుగా హాజరై రైతులకు స్ప్రే పంపులను అందజేశారు.ఈ సందర్భంగా కప్పట్రాళ్ల మల్లికార్జున మాట్లాడుతూ, చిన్న, సన్నకారు రైతులు అధిక ధరల కారణంగా వ్యవసాయ పరికరాలను కొనుగోలు చేయలేని పరిస్థితుల్లో ఇలాంటి రాయితీ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం, సేవా సంస్థలు కలిసి పనిచేయడం అభినందనీయమన్నారు.ఈ అవకాశాన్ని కల్పించేందుకు కృషి చేసిన లిఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి శ్రీమతి వైకుంఠం జ్యోతి, లిలితెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాయితీపై స్ప్రే పంపులను అందించిన లిలిఅక్షిత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అంజి స్వామిలి సేవలను కొనియాడారు.రైతులు కూడా ఈ సందర్భంగా ట్రస్ట్‌కు, సహకరించిన ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు లిపెద్ద కౌలుట్లయ్య, సందుపాలెం లాలప్ప, ఎర్రకౌలుట్ల, పెద్ద పాపన్న, సుధాకర్, వీరేష్, తిప్పన్న, వెంకటేష్, కౌలయ్యలి, రైతులు, గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్షాభావంతో విలవిల్లాడుతున్న రైతాంగం.

- పందికొన రిజర్వాయర్ నుంచి వెంటనే సాగునీరు విడుదల చేయాలి: సీపీఎం
- డిప్యూటీ తహసీల్దార్‌కు రైతులతో కలిసి వినతిపత్రం.
- ఉచిత ఎరువులు, విత్తనాలు అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్.



దేవనకొండ, జూలై 8 (స్ఫూర్తి పత్రిక): దేవనకొండ మండలంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పందికొన రిజర్వాయర్ నుంచి వెంటనే సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా నాయకుడు లిబి. వీరశేఖర్‌లి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం సీపీఎం నాయకులు వివిధ గ్రామాల రైతులతో కలిసి డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బి. వీరశేఖర్, అశోక్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి మండలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు.దాదాపు మూడు వారాలుగా వర్షం లేకపోవడంతో ఇప్పటికే విత్తనాలు వేసిన రైతులు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారని, పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొన్నందున వెంటనే పందికొన రిజర్వాయర్ నుంచి కనీసం వారం నుంచి పది రోజులపాటు సాగునీటిని విడుదల చేయాలని కోరారు. దీనివల్ల రైతులకు కొంత ఊరట లభిస్తుందని పేర్కొన్నారు.ఇప్పటికే ఎరువులు, పురుగుమందులు, విత్తనాల ధరలు విపరీతంగా పెరగడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు ఉచితంగా ఎరువులు, విత్తనాలు అందించాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్యలను ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు అత్యవసరంగా గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకపోతే రైతాంగం మరింత నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు లియూసుఫ్ బాషా, నాగేంద్ర, అనిల్ కుమార్, శివ, వీరప్ప రెడ్డి, నాగన్న, రామాంజనేయులు, మహబూబ్ బాషా, శ్రీనివాసులులితో పాటు వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## మరుపురాని మహానేత

# వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు





పిడుగురాళ్ల జూలై 8 (స్ఫూర్తి పత్రిక):: పిడుగురాళ్ల పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిడుగురాళ్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్టిబోయిన నరసింహారెడ్డి, యాసిన్ బిగ్, గద్దె అనంతరెడ్డి, చంద్రారెడ్డి, లోకపాణి అంజిరెడ్డి, జొన్నల రామిరెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం పులిహార పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయంలో రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా భారీ కేక్ కట్ చేసిన వైఎస్ఆర్ సీపీ నేతలు ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా చిట్టి పోయిన నరసింహారెడ్డి మాట్లాడుతూ..వైయస్ రాజశేఖర్ రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ఆశలు, ఆశయాలు సజీవంగా ఉన్నాయి అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు.ప్రజల గుండెల్లో గూడు కట్టుకొని ఉన్నాయి అన్నారు. పేదల అభివృద్ధి, సంక్షేమమే రెండు కళ్ళుగా భావించి తపించిన మహనీయుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్సార్ స్ఫూర్తితో పార్టీ క అన్నదానం కార్యక్రమాలు నిర్వహించాం అన్నారు. తండ్రి స్ఫూర్తి, ఆదర్శాలతో వైఎస్సార్ ఆశయాల సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పనిచేస్తున్నారు. ప్రజలు అధికారం అప్పగించగానే, జగన్ పేదల గురించి ఆలోచించి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారు. చంద్రబాబు అబద్ధపు హామీలను నమ్మి ఓటు వేసిన ప్రజలు, ఓటు వేసిన మరుసటి క్షణం నుంచే జగన్ ని ఎందుకు దూరం చేసుకున్నామా అనే ఆవేదన వారిలో కనిపిస్తోందన్నారు.రోడ్డుపైకి వస్తే కేసులు పెడతామని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటే కక్షసాధింపులకు పాల్పడతామని బెదిరించినా లెక్కచేయకుండా అభిమానులు తరలివచ్చారన్నారు. పట్టణంలోని వైఎస్సార్ విగ్రహం వద్దకు ఆయన అభిమానులు, చిట్టిబోయిన నరసింహారెడ్డి, యాసిన్ బేగ్, గద్దె అనంతరెడ్డి, చంద్రారెడ్డి, లోక పని అంజిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తరలివెళ్లి ఘనంగా నివాళు లర్పించారు.

**పై లోకంలో ఉన్న మహనీయుడు రాజశేఖర రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను.**

- వైఎస్ రాజశేఖర్ రెడ్డి సంపూర్ణ ఆశీస్సులు జగన్ మోహన్ రెడ్డి కి ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలంతా మళ్లీ జగన్ పాలన కోసం ఎదురుచూస్తున్నారు.
- వైఎస్సార్ ఆశయాలు, దీవెనలతో జగన్ మోహన్ రెడ్డి తిరిగి జనరంజకమైన పాలన సాగించాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను
- ఈ కార్యక్రమంలో పాల్గొని వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి నివాళు లర్పించిన వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరికీ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా...

**పూజితమ్మ స్క్రోలింగ్ పాయింట్స్**

- భౌతికంగా మన మధ్య లేకపోయినా, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా నాయకుడు వైఎస్ రాజశేఖర రెడ్డి .
- వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఈరోజు మన మధ్య లేకపోయినా.. ఆయన చేసిన మంచి పనుల వల్ల ఆయన పుట్టినరోజును మనమంతా ఒక వేడుకలా, పండుగలా జరుపుకుంటున్నాం.
- మహానేత వైఎస్సార్ చేసిన మంచి అందరి మనసుల్లో ఉంటుంది,ప్రతి ఇంటికీ, ప్రతి మనిషికీ, ప్రతి వర్గానికి ఆయన సంక్షేమ ఫలాలను అందించారు.
- వైఎస్సార్ వంటి గొప్ప నాయకుడిని కోల్పోవడం ఇప్పటికీ గుండెల్లో ఒక ఆరని, తీరని బాధగా మిగిలిపోయింది.
- రాజశేఖర రెడ్డి వదిలివెళ్లిన ఆశయాలను, పనులను పూర్తి చేయడానికి ఆయన వారసుడిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మనకు ఉన్నారు.
- తండ్రి ఆశయాలకు అనుగుణంగా, వైఎస్సార్ కంటే కూడా మెరుగైన రీతిలో జగనన్న పాలన అందిస్తుండటం మనందరికీ ఎంతో సంతోషాన్ని ఇస్తోంది.
- వైఎస్సార్ చేసిన పనుల గురించి చెప్పడానికి సమయం సరిపోదు, కానీ ఒక్క మాటలో చెప్పాలంటే ప్రజల వద్దకే పాలనను తీసుకువచ్చిన ఏకైక నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి
- వైఎస్సార్ తెచ్చిన ఆ పాలనను తిరిగి జగనన్న అదేవిధంగా కొనసాగించారు
- మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళులు అర్పిస్తూ.. ఆయన ఆశయాలను నెరవేరుస్తున్న జగనన్నకు ఆ భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

# సామాజిక న్యాయానికి పూలేవిగ్రహం స్ఫూర్తి

పట్నం రవీంద్రబాబు చారిటబుల్ ట్రస్ట్ రవీంద్ర 50వేల రూపాయలు విరాళాలు



కావలి:జూలై 8 (స్ఫూర్తి పత్రిక):సామాజిక న్యాయం చేకూర్చడంలో జ్యోతిరావు పూలే విగ్రహం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పట్నం రవీంద్ర బాబు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పట్నం రవీంద్ర బాబు పేర్కొన్నారు. బుధవారం కలిగిరి తహాశీల్దార్ కార్యాలయం సెంటర్ లో ఏర్పాటు చేస్తున్న మహాత్మ పూలే విగ్రహం కు ట్రస్ట్ తరపున 50 వేల రూపాయలు విరాళాలు అందించారు.ఈ సందర్భంగా రవీంద్రబాబు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి విద్యాపరంగా ఎన్నో పోరాటాలు చేసిన పూలే ఆశయాలు నేడు ఫలిస్తున్నాయని పేర్కొన్నారు.నాడు ఆయన చేసిన పోరాటంతో నేడు ఎంతోమంది బడుగు బలహీన వర్గాల వారు విద్యలో విజయాలు సాధించి సమాజంలో అన్ని రంగాలలో తమ ప్రతిభను చాటుకుంటున్నారని బాబు తెలిపారు.విద్య ద్వారానే విజయం లభిస్తుంది పూలే లక్ష్యం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి కావాలని ఆశయంతో తన సొంత మండలం అయిన కలిగిరిలో ఏర్పాటు చేస్తున్న పూలే విగ్రహానికి ఉడత భక్తిగా తన వంతు సాయం చేస్తున్నట్లు తెలిపారు.ఇంతటి అవకాశం తనకు లభించడం పట్ల ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఈ మేరకు 50 వేల రూపాయల నగదును తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు స్వర్ణ కొండయ్య, ఎమ్మార్పీఎస్ లీడర్ వెంగళరావు ఆధ్వర్యంలో విగ్రహ కమిటీకి అందజేశారు .యువకుడైన పట్నం రవీంద్ర స్వచ్ఛందంగా విగ్రహ ఏర్పాటు అభినందనీయమని ఆయన ఆశయాలను ఒకరికి చెప్పడమే కాక ఆచరణలో పాటిస్తుండడం ఎంతో ఆనందంగా ఉందని కమిటీ ప్రతినిధులు రవీంద్రను అభినం దించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు ఉదయ్,క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా 77వ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి



ఓబులవారిపల్లె జూలై 8 (స్ఫూర్తి పత్రిక): దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను వై.ఎస్.ఆర్.సి.పి. మండల కన్వీనర్ మరియు మాజీ జెడ్.పి.టి.సి. వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం చిన్న వరంపాడు అడ్డరోడ్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వై.ఎస్.ఆర్. విగ్రహానికి పూలమాలలు వేసి వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ నివాళులర్పించారు. 'జోహార్ వై.ఎస్.ఆర్. జోహార్ వై.ఎస్.ఆర్. జై జగన్' అంటూ నినాదాలు మార్మోగాయి.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఎన్.పి. జైపాల్ రెడ్డి, మల్లెం ఈశ్వరయ్య, లౌడి గంగరాజు, పోలి పాపిరెడ్డి, ముక్క రమేష్ కుమార్ రెడ్డి, వైస్ ఎం.పి.పి. గూడూరు గౌరీ శంకర్ రాజు, రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు ముక్కా శ్రీకాంత్ రెడ్డి, నూక పాపన్న గారి శివారెడ్డి, ఎం.పి.టి.సి. దుర్గాప్రసాద్, కో-ఆప్షన్ సభ్యులు షేక్ మౌలానా, వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు మారే సుకుమార్, ప్రతాప్ రెడ్డయ్య, శిగమాల రామచంద్రారెడ్డి, సురేందర్ రాజు, బి.ఆర్. ప్రేమ్ మరియు పలువురు వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నెం.137లో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన తహసీల్దార్, సిద్దేశ్వర రావు ఎంపీడీవో, రాజేంద్ర డిప్యూటీ ఎంపీడీవో రామ్మోహన్ రెడ్డి పి ఆర్ ఓ






ఓబులవారిపల్లి, జూలై 8 (స్ఫూర్తి పత్రిక): ఓబులవారిపల్లి పోలింగ్ స్టేషన్ నెం.137లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ **(SIR)** కార్యక్రమాన్ని ఈరోజు ఈఆర్‌వో **(ERO),** తహసీల్దార్, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, దరఖాస్తుల స్వీకరణ, అవసరమైన పత్రాల పరిశీలన తదితర అంశాలను పరిశీలించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రతి దరఖాస్తును పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా పరిశీలించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.అలాగే అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపుల కోసం నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని ప్రజలకు అధికారులు విజ్ఞప్తి చేశారు.అవసరమైతే ఇందులో సందర్శనలో పాల్గొన్న అధికారుల పేర్లు మరియు సమయం కూడా జోడించి మరింత పూర్తి వార్తగా సిద్ధం చేయగలను.

# దేశంలో అమ్మాయిల భద్రతే..దేశ భద్రత





జూలై 8 (స్ఫూర్తి పత్రిక): ప్రస్తుతం భారతదేశంలో అమ్మాయిలు భద్రతాపరమైన సమస్యలవలయంలో ఉన్నారని ,ఎవరికి వారే స్వయంగా తమ భద్రతను తామే చూసుకునేలా , తమ రక్షణ తామే చేసుకునేలా తయారు కావాల"ని అభయ పౌండేషన్ బాలచంద్ర స్వామీజీ అన్నారు. డోను లోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం అభయ ఫౌండేషన్ ద్వారా నిర్వహించినటువంటి ప్రేరణాప్రసంగ కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. కుటుంబ పరంగా, సామాజికంగా బాలికలు ఎదుర్కొంటున్న భద్రతాసమస్యలను వివరించి అప్రమత్తంగా ఉండటము, భద్రతా సంబంధమైన పరికరాలను కలిగి ఉండటం, ప్రతిఘటించటము, బ్యాడ్ టచ్ గురించి అవగాహన ఉండటము, అనంతశక్తి నాలోనే ఉన్నదన్న భావన కలిగి ఉండటం, సహాయం అడగడం, తమ బాధను ఆత్మీయులైన అమ్మలాంటి వారితో పంచుకోవడం వంటి విషయాలను సోదాహరణంగా వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి మైమున్నీసా, ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సురేశ్ బాబు, ఉపాధ్యాయులు లక్ష్మీనరసమ్మ, వేంకటశివుడు, నాగజ్యోతి,పద్మావతి ప్రభృతులు పాల్గొన్నారు

# నది కైరవడి వంకకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలి

**అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి**



నందవరంజూలై 8 (స్ఫూర్తి పత్రిక):మండల పరిధిలోని నది కైరవడి గ్రామ సమీపంలోని దెబ్బతిన్న వంకకు శాశ్వత మరమ్మతులు చేపట్టి ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించాలని ఎమ్మెల్యే బి.వి.జయ నాగేశ్వర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇటీవల ప్రమాదానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న తెలుగుదేశం పార్టీ నాయకులు,క్లస్టర్-1 ఇన్‌చార్జ్ కురువ వీరేష్ ని పరామర్శించేందుకు వెళ్తున్న సందర్భం గా మార్గమధ్యంలో నది కైరవడి వంకను ఎమ్మెల్యే పరిశీలించారు.అక్కడ కొనసాగుతున్న తాత్కాలిక మరమ్మతు పనులను పరిశీలించి,కాంట్రాక్టర్‌తో పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు.అనంతరం సంబంధిత ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడి,తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా అవసరమైన నిధులు మంజూరు చేసి శాశ్వత మరమ్మతు పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ప్రజలు భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోకుండా వంకను పూర్తిస్థాయిలో పునర్నిర్మించాలని సూచించారు.ఎమ్మెల్యే ఆదేశాలపై స్పందించిన అధికారులు,అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి నిధుల మంజూరుకు చర్యలు తీసుకుని,వంకకు శాశ్వత మరమ్మతు పనులు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు కాశీంవలి,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**టీడీపీ బీసీసెల్ ప్రధాన కార్యదర్శి డా మాచాని సోమనాథ్**




ఎమ్మిగనూరు జూలై 8 (స్ఫూర్తి పత్రిక): పట్టణంలోని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీసెల్ ప్రధాన కార్యదర్శి,మాచాని సోమప్ప మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు డా మాచాని సోమనాథ్ స్థానిక తన స్వగృహంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యం అని, ప్రస్తుత ఉరుకు,పరుగుల జీవితంలో శారీరక, మానసిక దృఢత్వమే మనిషికి నిజమైన సంపదని తెలిపారు.ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా ప్రశాంతమైన జీవితం గడపడమే మహాభాగ్యం అని అలాంటి భాగ్యాన్ని కొద్దో గొప్పో ప్రజలకు కల్పించాలి అనే సంకల్పంతో ఈనెల 14న మాచాని సోమప్ప మెమోరియల్ ట్రస్ట్ తరపున ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ఉచిత మెగా వైద్య శిబిరం జెమ్ కేర్ కామినేని హాస్పిటల్ కర్నూలు వారి సహకారంతో అనుభవజ్ఞులైన వైద్య బృందంతో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.ఈ మెగా ఉచిత వైద్య శిబిరం యందు బీపీ,షుగర్ (ఆర్ బి ఎస్ ), గుండెకు సంబంధించిన ఇసిజి ,2డిఇసిహెచ్ఓ మరియు ఊపిరితిత్తులకు సంబంధించి పి ఎఫ్ టి వంటి సుమారు 3 వేల రూపాయల విలువగల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని పాత్రికేయ సోదరులు, మీడియా మిత్రులతో పాటు ఎమ్మిగనూరు పట్టణంలోని వివిధ వార్డులలోని ప్రజలు, ఎమ్మిగనూరు పరిసర ప్రాంత ప్రజలు అందరూ సద్వినియోగించుకోవాలని తెలిపారు.

# హైదరాబాద్ సంస్థాన సమరయోధుడు



'వందేహం, మదురుం, శాంతం కాషాయాంబర శోభితం స్వాతంత్ర్యసరోల్లాసం రామానం దాఖ నాయకం' అని కళాప్రపూర్ణ డాక్టర్ దాశరథి అన్నారు. ఆయన చెప్పినట్టు.. హైదరాబాద్ స్టేట్ ప్రజలకు రాచరికం నుంచి విలీనం విముక్తి కలిగించిన వ్యక్తి స్వామి రామానంద తీర్థ.బ్రిటిష్ ప్రభుత్వం 1947, ఆగస్టు 15న భారతదేశానికి స్వాతం త్ర్యం ప్రకటించింది. అయితే, హైదరాబాద్ సంస్థానం మాత్రం భారతదేశంలో కలవడానికి నిరాకరించింది. అప్పుడు హైదరాబాద్ సంస్థానాన్ని అసఫ్ జాహీ వంశపు 7వ రాజైన 'మీర్ ఉస్మాన్ అలీఖాన్' పరిపాలిస్తున్న రోజులు. యావత్ భారతంలో తమ అధికారాన్ని వదులుకొని బ్రిటిష్ ప్రభుత్వం నిష్క్రమిస్తుండగా,అఖండ దేశంలోని చిన్న భాగంలో ఫ్యూడల్ నిరంకుశ పాలన ఉండటం చూడలేమని స్వామి రామానంద తీర్థ హెచ్చరించారు. అంతేకాదు, 1946, జూలై 3న 'భారతదేశంలో రాజకీయ విప్లవం వస్తున్న తరుణంలో హైదరాబాద్ సంస్థానం దీని నుంచి తప్పుకోజాలదు' అంటూ ప్రభుత్వానికి ధిక్కార స్వరం వినిపించారు. స్వామిజీ ఇచ్చిన ఈ నినాదానికి ప్రభావితులైన అనేకమంది యువతీయువకులు 'వందేమాతరం' అంటూ హైదరాబాద్ సంస్థాన విలీన/ విమోచన సంగ్రామంలో దూకారు.సంస్థానంలో నానాటికీ విషమించిపోతున్న పరిస్థితుల నుంచి కవులు, కళాకారులు, సామాన్యులు, మహిళలు, సమస్త ప్రజలకు విముక్తి కలిగించే ఏకైక ఆశాదీపం స్వామి రామానంద తీర్థ. ఆయన శిష్యరికంలో జాతీయ ఉద్యమ ప్రభావం వల్ల మాజీ ప్రధాని పీవీ నరసింహారావుతో పాటు ఇతర ప్రముఖులు 'వందేమాతరం' అంటూ నినదించారు. ఈ ఉద్యమం ఔరంగాబాద్, వరంగల్, గుల్బర్గా, నాందేడ్, మహబూబ్‌నగర్ జిల్లాల్లోనూ మార్మోగింది. సంస్థానంలో ప్రతి తాలూకాలో, పట్టణంలో సత్యాగ్రహాలు పుంజుకున్నాయి. జాతీయ పతాకం ఎగురవేసినందుకు పద్మజానాయుడిని అరెస్టు చేశారు.దేశభక్తుడు పండిట్ నరేంద్ర, బూర్గుల రామకృష్ణారావు, జి.రామాచారి, గణపతిరావు, జ్ఞానకుమారి హెగ్డే, వందేమాతరం రామచంద్రరావు, కాటం లక్ష్మీనారాయణ, వట్టికోట ఆళ్వారు, బిర్దీచంద్ చౌదరీ, జీఎస్ మెల్కొటే, కాళోజీ నారాయణరావు, ఎం.ఎస్ రాజలింగం, దామోదర్ పాంగ్రేకర్, డి.బిందూ, జమలాపురం కేశవరావు, కొండా లక్ష్మణ్‌బాపూజీ లాంటి అనేకమంది నాయకులను జైళ్లలో బంధించారు. 1947 ఆగస్టు 7న త్రివర్ణ పతాకాన్ని చేతబూని, 'ఇండియా యూనియన్‌లో హైదరాబాద్ కలవాల'ంటూ సుల్తాన్ బజార్‌లో సత్యాగ్రహం ప్రారంభించడంతో పోలీసులు వారిని అరెస్టు చేసి వరంగల్ జైలుకు పంపారు. సుప్రసిద్ధ కవి దాశరథి , ఇటిక్యాల మధుసూదన్‌రావు లాంటివారితో జైళ్లను నింపేశారు.ఈ నేపథ్యంలో స్వామిజీ ఢిల్లీకి వెళ్లి సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్, నెహ్రూలను కలిశారు. హైదరాబాద్ సంస్థాన స్థితిగతులను, ఖాసీం రజ్వీ జరుపుతున్న దురాగతాలను వారిముందు ఏకరువు పెట్టారు. రజాకార్ల నిషేధానికి శాంతిభద్రతల దృష్ట్యా బొల్లారంలో భారత సైన్యాన్ని దించుతామని 1948 ఆగస్టు 31న అప్పటి ఇండియా గవర్నర్ జనరల్ సి.రాజగోపాలాచారి తెలిపారు.1948 సెప్టెంబర్ 13 తెల్లవారుజామున భారత ప్రభుత్వ సైన్యాలు హైదరాబాద్ సంస్థానంలో ప్రవేశించాయి. కమాండింగ్ ఇన్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ మహారాజా, రాజేందర్ సింహాజీ నేతృత్వంలో భారత సైన్యం షోలాపూర్ నుంచి, రెండవ దళం విజయవాడ నుంచి మూడవ దళం అహ్మద్‌నగర్ నుంచి మూకుమ్మడిగా చుట్టుముట్టడంతో హైదరాబాద్ స్టేట్ ప్రజల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.ఈ నేపథ్యంలో సుల్తాన్‌బజార్‌లో తన నివాసం వద్ద ప్రజలను ఉద్దేశించి స్వామిజీ ప్రసంగించారు. 'ఇది చరిత్రాత్మక పోరాటం, చెప్పలేని బాధలను అనుభవించిన మనం ఎన్నో అగ్ని పరీక్షలను ఎదుర్కొని ఘన విజయం సాధించాం. ఈ పోరాటంలో ప్రాణత్యాగం చేసిన వేలాదిమంది ప్రజలకు కార్యకర్తలకు, కర్షకులకు, కార్మికులకు, విద్యార్థులకు, మహిళామణులకు ఇదే నా అశ్రుతర్పణం' అని భావోద్వేగానికి గురయ్యారు.1948, సెప్టెంబర్ 17న నిజాం నవాబ్ హైదరాబాద్ రేడియో స్టేషన్ నుంచి ప్రసంగిస్తూ భారత యూనియన్‌లో హైదరాబాద్ సంస్థానం బేషరతుగా విలీనమైందని ప్రకటించారు. 1972 జనవరి 22న స్వామిజీ శివైక్యం చెందారు. ఆ తర్వాత ఆయన అనుంగు శిష్యుడు అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పీవీ నరసింహారావు స్వామిజీ సంస్మరణార్థం 'స్వామి రామానంద తీర్థ మెమోరియల్' సంస్థను బేగంపేటలో స్థాపించారు. ఇక్కడే 'స్వామిజీ సమాధి' ఉండటం గమనార్హం.


# పంజరంలో చిలుక

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు కావడంతో మద్యం పాలసీ కేసులో ఒక అంకం పూర్తయింది. బెయిల్‌పై వాదనల సందర్భంగా సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు కేంద్ర దర్యాప్తు సంస్థలకు, ముఖ్యంగా సీబీఐకి చెంపపెట్టు లాంటివని చెప్పాలి. 'బెయిల్ ఇవ్వడం సర్వదా వాంఛనీయం. కానీ, జైలు అనేది అసాధారణ పరిస్థితుల్లో మాత్రమే వర్తింపజేయాలి. పంజరంలో ఉన్న పెంపుడు చిలకలా ప్రవర్తించవద్దు.ఆ ముద్రను చెరిపేసుకోవాల్సిన బాధ్యత సీబీఐ మీదే ఉన్నద'ని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడటమే అందుకు కారణం. ఈ మందలింపుల నేపథ్యంలో



సీబీఐ ఏమైనా నేర్చుకుంటుందా? అనేది సందేహాస్పదమే. ఎందుకంటే, పెంపుడు చిలుక పంజరం నుంచి తనంతట తానుగా బయటకు వచ్చి స్వేచ్ఛగా ఎగరలేదు. అది ఎగరాలంటే దాన్ని పంజరంలో బంధించినవాళ్లు మొదట మారాలి. అప్పుడే బంధనాలను తెంపుకొని తనదైన వాస్తవ కర్తవ్యం దిశగా చిలుక ఎగురగలుగుతుంది.ఒకప్పుడు జాతీయ దర్యాప్తు సంస్థలంటే వెన్నులో వణుకు పుట్టేది. అవి రంగంలోకి దిగాయంటే నేరస్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తేవి. ఎందుకంటే, ఎలాంటి లాలూచీ లేకుండా, రాజీపడకుండా అవి దర్యాప్తు జరుపుతాయని గట్టి నమ్మకం. ఇదంతా గత చరిత్ర. రానురాను వాటి పరిస్థితి దిగజారుతూ వస్తున్నది. ఈ దిగజారుడు కాంగ్రెస్ హయాంలోనే మొదలైంది. సుప్రీంకోర్టు ప్రస్తావించినట్టుగా సుకుమారమైన చిలుకలా కాకుండా, మెడలో గొలుసు ఉన్న పెంపుడు కుక్కలా వ్యవహరించేవని కేంద్ర దర్యాప్తు సంస్థలు అప్పట్లోనే తీవ్రమైన విమర్శలు ఎదుర్కొన్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వాలు తమ రాజకీయ అవసరాలకు అనుగుణంగా ఉపయోగించడం వల్ల వాటి ప్రతిష్ట కొంతమేరకు మసకబారగా.. బీజేపీ నేతృత్వంలోని మోదీ సర్కార్ ఇష్టారాజ్యంగా ఉపయోగిస్తున్న తీరుతో అది మరింతగా భ్రష్టుపట్టింది. అన్ని కేసులు అదే తరహాలో జరుగుతున్నాయని చెప్పలేం కానీ, రాజకీయ కేసుల విషయంలో మాత్రం దర్యాప్తు సంస్థల తీరు వివాదాస్పదమవుతూనే ఉన్నది. ఇది ఎవరూ కాదనలేని వాస్తవం. సుప్రీంకోర్టు అక్షింతలతో ఈ విషయం మరో మారు స్పష్టమైంది.ఢిల్లీ మద్యం పాలసీ కేసులో సీబీఐ వ్యవహరించిన తీరు మొదటినుంచీ సందేహాస్పదమే. నెలల తరబడి ఈడీ కేసు నడుస్తుంటే చూస్తూ కూర్చున్న సీబీఐ.. ఆ కేసులో బెయిల్ లభించగానే ఉన్నపళంగా ఆయనపై కేసు దాఖలు చేయడం గమనార్హం. విపక్ష నేతలపై సీబీఐ, ఈడీలను ప్రయోగించడం, వారు బీజేపీకి వత్తాసు పలకగానే కేసుల నుంచి విముక్తి కల్పించడం ఈ మధ్య పరిపాటిగా మారింది. మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ ఉదంతం అందుకు చక్కటి ఉదాహరణ.సుప్రీం వ్యాఖ్యల తర్వాతైనా దర్యాప్తు సంస్థల పనితీరు మెరుగుపడాల్సిన అవసరం ఉన్నది. అంతేకాదు, నిగ్గుతేలే కేసుల సంఖ్య కూడా పెరగాలి. అందుకు మొదటగా దర్యాప్తు సంస్థలు జవాబుదారీతనంతో వ్యవహరించాలి. అలా జరగాలంటే ముందుగా వాటిని కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో నుంచి బయటపడేయాలి. ఆమూలాగ్రం పారదర్శకత తేవాలి. పూర్తిస్థాయి స్వతంత్ర ప్రతిపత్తి కల్పించాలి. వాటి నియంత్రణను పూర్తిగా పార్లమెంటరీ కమిటీకి అప్పగించాలి. ఇలాంటి విప్లవాత్మక మార్పులు జరిగితే తప్ప కేంద్ర దర్యాప్తు సంస్థల పనితీరు మెరుగుపడదు. అయితే బీజేపీ నేతృత్వంలోని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ హయాంలో అది జరుగుతుందని ఆశించడం అత్యాశే.


## నైట్ షిఫ్ట్‌కు మహిళలను వద్దనలేం: సుప్రీంకోర్టు



నైట్ షిఫ్ట్‌లో పనిచేసే మహిళలను అడ్డుకోలేమని సుప్రీంకోర్టు తెలిపింది. రాత్రి పూట పని చేయకూడదని వాళ్లకు చెప్పలేమని కోర్టు స్పష్టం చేసింది. నైట్ షిఫ్ట్‌ల నుంచి మహిళా డాక్టర్లకు విముక్తి కల్పిస్తూ బెంగాల్ సర్కారు తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. మహిళలకు మినహాయింపులు అవసరం లేదని, వాళ్లకు కేవలం సమాన అవకాశాలు కావాలని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ ఘటనపై నమోదు అయిన సుమోటో కేసు విచారణ సమయంలో కోర్టు పేర్కొన్నది. సీజేఐ చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ ఈ కేసులో తీర్పునిచ్చింది. జస్టిస్ జేబీ పర్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. మహిళ భద్రత దృష్ట్యా.. మహిళా డాక్టర్లు రాత్రిపూట పనిచేయ వద్దు అని కోర్టులో కేసు దాఖలైంది.రాత్రిపూట పనిచేయవద్దు అని మహిళలకు ఎలా చెబుతాం, వాళ్లకు మినహాయింపులు కాదు, సమాన అవకాశాలు కావాలి, అన్ని పరిస్థితుల్లోనూ పనిచేసేందుకు మహిళా డాక్టర్లు ఆసక్తిగా ఉన్నారని, వాళ్లు కచ్చితంగా అన్ని పరిస్థితుల్లో పనిచేయాలని, బెంగాల్ సర్కారు తమ నిర్ణయాన్ని సరి చేసుకోవాలని, 12 గంటల షిఫ్ట్‌ను దాటేసి మహిళలు పనిచేయరాదు అని చెప్పలేమని, సైనిక దళాల్లో రాత్రి పూట పనిచేసే మహిళలు ఉన్నారని ధర్మాసనం తెలిపింది. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం మహిళా డాక్టర్లకు రక్షణ ఇచ్చేందుకు వెనుకాడితే, అప్పుడు కేంద్ర ప్రభుత్వం వాళ్లకు రక్షణ ఇస్తుందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు.నైట్ షిఫ్ట్ విషయంలో సవరణ చేస్తూ కొత్త నోటిఫికేషన్ జారీ చేస్తామని బెంగాల్ సర్కారు తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ తెలిపారు.

# పోరు తెలంగాణ వీర కవి 'మేర మల్లేశం'

సిద్ధాంత నిబద్ధత, నిలువెల్ల నిజాయితీ, బతుకంతా త్యాగనిరతి, పేదరికానికి ఎదురీత.. ఈ లక్షణాలన్నీ ఒకే వ్యక్తిలో పోటెత్తాయంటే ఆ జీవితం ఎంత కల్లోలమవుతుందో ఊహించవచ్చు. ఈ ఆటుపోట్లను ఎదుర్కొంటూ సమసమాజం కోసం కమ్యూనిస్టు కార్యకర్తగా, ప్రజాకవి గాయకుడిగా బతుకుబండి లాగినవాడు మేర మల్లేశం. తన కార్యక్షేత్రం కరీంనగర్ దగ్గరి హుస్నాబాద్ ప్రాంతానికే పరిమితమైనందు వల్ల మల్లేశం పోరాట జీవితం, పాటలు బయటి ప్రాంతానికి తెలిసిరాలేదు. ఆచరణలో సిద్ధాంత పొంతన కోల్పోతున్న కమ్యూనిస్టులతో ఆయనకు ఏర్పడిన వివాదాల వల్ల కూడా మల్లేశం ఘనత ఎవరికీ పట్టనిదైంది. హుస్నాబాద్ ప్రాంతంలో తొలి కమ్యూనిస్టుగా దొరతనాన్ని ఎదిరించిన చరిత్ర ఆయనది. ఆ ప్రాంతం నుంచి వచ్చిన సీపీఐ నేతలందరూ ఆయన వెనుక నడిచినవారే.ఆయన పాటలకు గొంతు కలిపినవారే. నెహ్రూ పాలనకు వంతపాడుతూ, ఆశయాన్ని వదిలేసిన కమ్యూనిస్టుల తీరు నచ్చక మల్లేశం పార్టీకి దూరమవుతూ ఒంటరిగానే పీడిత జనానికి బాసటగా నిలుస్తూ తన బతుకును సాగించాడు.'మేర మల్లేశం' జీవితకాలం 1924-1997. హుస్నాబాద్ దగ్గరి అక్కన్నపేట ఆయన స్వగ్రామం. ఊర్లో బట్టలు కుడుతూ బతుకుతున్న తన తండ్రి భూస్వామితో తలెత్తిన గొడవ వల్ల ప్రాణ భయంతో ఊరు వదిలి, మహారాష్ట్రకు వెళ్తే, మల్లేశం హైదరాబాద్‌కు వచ్చాడు. ఒక టైలరింగ్ కంపెనీలో పనికి కుదిరిన ఆయనకు ఆర్యసమాజ్, భారత కమ్యూనిస్టు పార్టీ పరిచయమయ్యాయి. కమ్యూనిస్టు సిద్ధాంతానికి, పోరాటాలకు ఆకర్షితుడై పార్టీలో చేరిన మల్లేశం నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో భాగమయ్యాడు. పోరాట పాటలు తోడయ్యాయి. నిజాం పాలనపై వ్యతిరేకంగా పాటలు ఆశువుగా పాడేవాడు. హుస్నాబాద్ ప్రాంతంలో ఉద్యమ వ్యాప్తి కోసం తన వెరపులేని ప్రసంగాలతో, ఆకట్టుకొనే పాటలతో జనాన్ని ఏకం చేశాడు. పార్టీ అండతో దొరతనపు దౌర్జన్యాన్ని తన పాటలతో ఎండగట్టాడు.పార్టీ కార్యక్రమాల్లో భాగంగా 1947, సెప్టెంబర్‌లో ఊర్లలో జాతీయ జెండాలను ఎగురవేయడం, ప్రజల వద్ద ఉన్న తుపాకులను పార్టీకి అందజేయడం లాంటివి జరిగాయి. వెల్దండ ప్రాంతంలో ఈ పనుల్లో ఉన్న మేర మల్లేశంను స్థానిక గ్రామాధికారులు నిజాం పోలీసులకు పట్టించారు. అలా డిసెంబర్, 1947 నుంచి జనవరి 1951 దాకా మల్లేశం జైలు జీవితం గడిపారు. ఆ నాటి జైళ్లలో పోలీసులు కమ్యూనిస్టులను ఎంత హీనంగా చూసేవారో, ఎలా హింసించేవారో మల్లేశం స్వీయ చరిత్రలో అనుభవపూర్వకంగా ఉన్నది. 'రజాకార్లు మమ్ముల్ని పెట్టని హింస లేదు. కొట్టుడు, తన్నుడు, తుపాకులతో గుద్దుడు, మీసాలను పట్టుకార్లతో పీకుడు, ముఖం మీద కాంద్రించి ఊంచుడు, నీళ్లడిగితే నోట్లె ఉచ్చ పోసుడు' చేసేవారని రాసుకున్నారు. ఈ కాలంలో మల్లేశం జనగామ, హైదరాబాద్, ఔరంగాబాద్, జాల్నా జైళ్లలో గడిపాడు.జైలు నుంచి విడుదలయ్యాక ఎన్నికల్లో కమ్యూనిస్టు అభ్యర్థుల గెలుపు కోసం ఆయన ఊరూరా తిరిగి ప్రసంగాలు, పాటలతో ప్రచారం చేశారు. నాటి నెహ్రూ ప్రభుత్వాన్ని పార్టీ పొగుడుతున్న తీరును నిరసిస్తూ జాప లక్ష్మారెడ్డితో కలిసి విమర్శ పెట్టారు. నాయకుల సమాధానంతో సంతృప్తి చెందక బయటికి వచ్చాడు. అప్పటినుంచి ఏ పార్టీలో చేరలేదు. తనదైన రీతిలో కాలక్రమంగా వచ్చిన అన్ని ఉద్యమాల్లో తన వంతు పాత్ర పోషించాడు. భార్య అరుణ కూడా ఆయన భావజాలాన్ని అనుసరించేదే. పూర్తి అనుకూలవతి. కుటుంబ పోషణ భారమంతా అరుణనే చూసేది. వారికి 8 మంది పిల్లలు. ఖర్చులకు డబ్బు సరిపోక పిల్లలు చాలా ఇబ్బందులు పడ్డారు. ఇల్లు గడవడమే కష్టమై, ఎవరి చదువులు సరిగా సాగలేదు. సంపాదన కోసం మల్లేశం వ్యవసాయం, వ్యాపారం చేసినా నష్టమే మిగిలింది. తనలోని నిజాయితీ, నిబద్ధతలను వదులుకోలేక మల్లేశం ఈ కష్టాలను అనుభవించాడు.1970లో స్వాతంత్ర్య సమరయోధుల పింఛన్‌కై మిత్రుల ఒత్తిడితో దరఖాస్తు చేసుకున్నాడు. రైలు చార్జీలు లేక ఢిల్లీకి వెళ్లలేదు. తామ్రపత్రం కలెక్టర్ ఆఫీసుకు వచ్చింది. నెల నెలా రూ.200 వచ్చేవి. ఆ సొమ్ము కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చింది. తొలి తెలంగాణ రాష్ట్రోద్యమానికి కమ్యూనిస్టులు మద్దతు ఇవ్వకున్నా తాను మాత్రం తెలంగాణ వైపు నిలిచాడు. 1980 తర్వాత విప్లవ రాజకీయాల వైపు మొగ్గడంతో మళ్లీ పోలీసులతో చిక్కులు తప్పలేదు. 1996లో ప్రముఖ రచయిత మలయశ్రీ సారథ్యంలో మల్లేశం దంపతులకు సత్కారం జరిగింది. గుండెలోని రెండు కవాటాలు దెబ్బ తినడంతో మల్లేశం 1997, ఆగస్టు 19న కన్నుమూశాడు. ఆయన అంతిమయాత్రకు తెలిసిన ఊర్లన్నీ కదిలివచ్చాయి. అంతకపేటలో సీపీఐ ఆయన స్మారకస్థూపం ఏర్పాటు నిర్మించింది.ఇంతకాలం విస్మృతికి గురైన ఆయన పోరు చరిత, పాటల ఘనత ఇటీవల వెలువడ్డ 'మేర మల్లేశం-స్వీయ చరిత్ర-పోరాట పాటలు' అనే పుస్తకంతో వెలుగుచూశాయి. సుమారు నలభై ఏండ్ల కిందట కవి అన్నవరం దేవేందర్ స్వయంగా మల్లేశంను కలిసి మాట్లాడి, చర్చించి, సేకరించిన సమాచారానికి పుస్తక రూపమిది.1997లో దేవేందర్ సంపాదకత్వంలో 'మేర మల్లేశం %-% పోరాట పాటలు' అనే చిన్న పుస్తకం వచ్చింది. అందులో మల్లేశం రాసిన వాటిలో




లభ్యమైన 31 పాటలున్నాయి. అందులో చాలామట్టుకు స్థానిక దొరల ఆగడాలను ఎదిరిస్తూ రాసినవే. ప్రస్తుత పుస్తకానికి కె.ముత్యం సంపాదకుడు. పరిశోధకుడిగా అన్నవరం అందించిన సమాచారంతో తెలంగాణ సాయుధ పోరాటంలో మల్లేశం పాత్రను ముత్యం ఎంతో క్రమబద్ధంగా వివరించారు. ఈ పుస్తకంలో స్వయంగా మల్లేశం రాసుకొని అన్నవరం దేవేందర్‌కు ఇచ్చిన 15 పేజీల స్వీయ చరిత్ర ఉన్నది. సుమారు యాభై ఏళ్ల మల్లేశం ప్రజా జీవితంపై కె.ముత్యం రాసిన విపుల వ్యాఖ్యానం ఉన్నది. అనుబంధంగా 'మేర మల్లేశం పోరాట పాటలు' ఉంది. తెలంగాణ మేరు సంఘం తరఫున కొత్తకోట కరుణాకర్‌రావు దీనికి ప్రచురణకర్తగా ఉన్నారు. ఇలా వీరి కృషిఫలితంగా ఒక విస్మృత తెలంగాణ పోరు బిడ్డకు చరిత్రలో చోటు లభిస్తున్నది.

# మన తెలుగు గొప్పతనం




ప్రపంచవ్యాప్తంగా ఉన్న 18 కోట్ల మంది ప్రజలు మాట్లాడే భాష 'తెలుగు'. మన దేశంలో హిందీతర్వాత ఎక్కువగా మాట్లాడే రెండవ భాష కూడా మన తెలుగే. ఈ మధ్య బ్యాంకాక్‌లో జరిగిన అంతర్జాతీయ లిపి సదస్సులో కొరియా భాష తర్వాత రెండవ అంతర్జాతీయ లిపిగా తెలుగునే సమర్థించారు. అంత చక్కని అజంత భాష మనది. అమర భావాల అమృత భాష మన తెలుగు నుడి.ఇక తెలుగు నుడి చరిత్ర గురించి చెప్పుకొంటే.. ఇది క్రీస్తుకు ముందు దాదాపు 3000 ఏండ్ల కిందటనే తొలి అడుగులు వేసిన ద్రవిడ భాష అని చెప్పవచ్చు. అంటే, ఆదిమ ద్రవిడ భాషల చరిత్ర క్రీస్తుపూర్వమే కొన్ని శతాబ్దాల ముందున్నది.ప్రపంచంలో అన్ని భాషల కన్నా పాత భాషగా పాత సుమేర్ భాషను ఎక్కువమంది అంగీకరించారు. తర్వాత పాత ఈజిప్ట్, హిబ్రూ, గ్రీకు, పాత చైనా, కొరియా భాషలు పాతవిగా గుర్తించారు. మన తెలుగు ద్రవిడ భాషా కుటుంబానికి చెందినది. సంస్కృతం, ఉర్దూ, ఇంగ్లీషు, ఫ్రెంచి భాషలు ఇండో ఆర్యన్ భాషా కుటుంబానికి చెందినవి. అంటే, ఇండో యూరప్ కుటుంబానికి చెందినవి. మరి మన ద్రవిడ భాషలైన తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం, తులు, కొడగు, కుడుక్, గోండి, గదబ మొదలైనవి ద్రవిడ భాష కుటుంబానికి చెందినవి. ఇక కొందరున్నట్టుగా జనని సంస్కృతంబు సకల భాషలకు అన్న మాట తప్పని ఎందరో సాహితీవేత్తల వాదన. నిజమే. తెలుగు, తదితర ద్రవిడ భాషలకు, సంస్కృతానికి సంబంధమే లేదంటారు. ఇక ఇతర భాషలు చూస్తే హిందీ సంస్కృతం, ప్రాకృతం, ఉర్దూ, బెంగాలీ, పంజాబీ, అస్సామీ, గుజరాతీ, ఒరియా, మరాఠీ, కశ్మీరీ, కొంకణి, నేపాలీ, ఈ భాషలన్నీ ఇండో ఆర్యన్ భాష కుటుంబానికి చెందినవి.ద్రవిడ భాషల్లో మొదటగా విడివడిన భాష తెలుగు. ఆ తర్వాత తమిళం, కన్నడం, మలయాళం విడిపోయాయి. ప్రపంచంలో దాదాపు 6000 భాషలున్నాయి. వాటిలో సొంత లిపి కలిగి ఉన్న భాషలు దాదాపు 400 లోపు. భారతీయ భాషా కుటుంబాల్లో ముఖ్యమైనవి రెండు భాషా కుటుంబాలు. ఒకటి, ఇండో ఆర్యన్ భాషా కుటుంబం. రెండవది, ద్రవిడ భాషా కుటుంబం. ఇండో ఆర్యన్ భాషలకు చెందినవి ఉత్తర భారతీయ భాషలు. వాటిని ఉత్తర భారతీయ ఆర్య భాషలని కూడా అంటారు. ద్రవిడ కుటుంబానికి చెందిన భాషలు దక్షిణ భారతీయ భాషలు%ౌ% వీటిని ద్రవిడ భాషలంటారు.ప్రపంచంలో ఉన్న భాషల్లో ఎక్కువ ధాతువులు ఉన్న భాష మన తెలుగే. క్రియా ధాతువులు తమిళంలో 450, హిందీలో 350, సంస్కృతంలో 1400 ఉంటాయి. మరి, మన భాషలో ఎన్నో తెలుసా? తెలుగు భాషలో 1800 ధాతువులున్నాయి. అంత గొప్ప భాష మనది. ధాతుక్రియలు అంటే.. 'కోయు, మూయు, వ్రాయు, వచ్చు, పోవు, కూరు, వండు, నేయు, తెచ్చు, ఇచ్చు'.. ఇలా.. ఉదాహరణకు 'చేయు' అనే మూల క్రియనే తీసుకుంటే ఆ మూల ధాతువు నుంచి ఎన్నో పదాలను పుట్టించవచ్చు. అవి.. 'చేత, చేనేత, చేయగల, చేసి, చేసిన, చేయుచున్న, %ౌ% ఇలా వేల పదాలు పుట్టించుకోవచ్చు. ఈ సౌలభ్యం ఇతర భాషా నుడులలో ఇంతగా లేదు. మన తెలుగు అజంత భాష కాబట్టి, ప్రతి పదం చివర అచ్చు ఉచ్చారణతో మాట అంతమవుతుంది.ఉదాహరణకు 'అందరూ..' దీనిలో చివరి అక్షరం. ఇలాగే అన్ని మాటల చివర అచ్చు ఉచ్చారణతో ఉంటుంది. ఇలాంటి ఉచ్చారణ లాటిన్ ఇటాలియన్ భాషకు కూడా ఉన్నది. అందుకే, ఈ భాష కూడా అజంత భాష కాబట్టి తెలుగును 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్' అన్నారు.తెలుగు వినడానికి, అనడానికి అందమైన ఒంపు సొంపుల భాష . తేట తేనెల భాష. సంగీతానికి అనువైన భాష. అమృత నుడుల పాలధారలో పంచదార కలిసిన భాష. మన అమ్మ నుడి తెలుగు నుడి. మన భాషలో ఏది పలుకుతామో అదే రాస్తాం. కానీ, కొన్ని భాషల్లో అలా ఉండదు. మచ్చుకు ఇంగ్లీష్ తీసుకున్నట్టయితే 'కామ్ ఇక్కడ ను పలకం, అలాగే బుట్ కావాలి, కానీ బట్ అని పలుకుతారు. తెలుగులో అలా కాదు. ఎన్ని వ్రాలు పలుకుతామో, అన్ని అక్షరాలే చాలు. మచ్చుకు అమ్మ అనే మాట ఉంటే.. అంమ్మ రెండు అక్షరాలు. అదే ఇంగ్లీషులో మదర్ అంటే మందంర్=3 వ్రాలు. కానీ ఇంగ్లీష్‌లో ఆరు అక్షరాలు కావాలి. చూశారా మన తెలుగు గొప్పదనం. అందులో ఉన్న సౌందర్యం, సౌలభ్యం. కనుక భాషాపరంగా భారతదేశంలో అన్ని భాషల కన్నా మన తెలుగే గొప్ప.

కాబట్టే, కన్నడ ప్రభువైన శ్రీకృష్ణదేవరాయల వారు 'దేశ భాషలందు తెలుగు లెస్స' అన్నారు. ఇది నూటికి నూరుపాళ్లు నిజం. ఇతర భాషల వారు మన భాషను గొప్పగా కీర్తిస్తుంటే, మనం మాత్రం తెలుగు వారమై ఉండి, డాలర్ల వ్యామోహంలో పడి పరభాష, పరుల సంస్కృతిలో కూరుకుపోతున్నాం. కన్న తల్లిని 'అమ్మా' అని పిలవడానికి సిగ్గుపడుతున్నాం. అమ్మను 'మమ్మీ' చేసి ఆనందిస్తున్నాం. ఇందుకు నవ్వుకోవాలో, ఏడ్వాలో అర్థం కాని పరిస్థితి.మన ప్రజల కట్టూ బొట్టు ఎలా ఉండేది? ఆంగ్లేయులు ప్రవేశించి వారి భాషను, వారి సంస్కృతిని మనపై రుద్దారు. దీంతో మనకు తెలియకుండానే వాళ్ల సంస్కృతీ సంప్రదాయాలు మన జీవితంలోకి వచ్చి చేరాయి. అంటే ఒక భాష నశిస్తే, ఆ భాష మాట్లాడే ప్రజల సంస్కృతి కూడా నాశనమవుతుంది. అందుకే.. 'ఒక జాతి సంస్కృతిని నాశనం చేయాలంటే, మొదటగా వారి మాతృభాషను నాశనం చేస్తే చాలు' అని 'మెకాలే' అన్నారు.ఇకనైనా మనం ఇతర భాషల్లోని మాటలకు తెలుగులో అందరికీ అర్థమయ్యే మన జనవాడుక అచ్చ తెలుగు మాటలను పొం దిక చేసుకుందాం. అలా చే యరు, ఎందుకంటే వాళ్లకు తెలుగంటే దేశ్యమని, గ్రామ్యమని, హీన భాషని, లేకి భాషగా భావిస్తారు. అందుకే, అనువాదాలన్నీ సంస్కృత మిళితాంధ్ర భాషనే వాడారు. అందుకే, మేధావులంతా, గత మహానుభావులంతా తెలుగును చిన్నచూపు చూసి, వేల్పునుడికి పెద్దపీట వేశారు. ఇలా నేననడం చాలామంది సం స్కృతవాదులకు నాపై చాలా కోపం వస్తుందేమో.. అయినా, నిజాన్ని నిక్కచ్చిగా చెప్పుకోక తప్పదు.సంస్కృతం మనపై రుద్దడం వల్ల మన తెలుగుకు ఈ సంకర గతి పట్టింది. ఇది అందరూ మనస్ఫూర్తిగా అంగీకరించవలసిన నగ్న సత్యం. ఇది మన తెలుగుకున్న పెద్ద ఇబ్బంది. ఇది మనం గ్రహించకపోవడమే మనం చేసే పెద్ద తప్పు.దేవుని గుడిలో ప్రార్థనలు తమిళంలో, సంస్కృతంలోనూ ఉంటాయి. కానీ తెలుగులో ఉండవు. దేవుళ్లకు తమిళం, సంస్కృతం భాషలు అర్థమైనప్పుడు తెలుగు ఎందుకు అర్థం కాదు? మనం తెలుగులో ప్రార్థనలు ఎందుకు చేయకూడదు? ఇలా చెప్పుకొంటూ పోతే అనేక శ్లోకాలు, ప్రార్థన గీతాలు, మేలుకొలుపులు, సుప్రభాతాలు అన్ని అర్థం కాని సంస్కృతంలోనే ఉంటాయి. వాటిని ఎందుకు అచ్చ తెలుగులోకి అనువదించకూడదు? అందరికీ అర్థమయ్యే రీతిలో చేయవచ్చు కదా? ఒకసారి ఈ దిశగా ఎందుకు ఆలోచించకూడదు?అచ్చమైన తెలుగు కోసం ఎందరో మహానుభావులు కృషిచేశారు, వారిలో ముఖ్యంగా గిడుగు రామ్మూర్తి, గురజాడ, వీరేశలింగం పంతులు, ఆదిభట్ల నారాయణదాసు, చిలుకూరి నారాయణరావు, నారు నాగనార్యులు, శ్రీపాద కృష్ణమూర్తి, మారేపల్లి రామచంద్ర కవి, కాళోజీ.. ఇలా ఎందరో మహానుభావుల గురించి చెప్పుకోవచ్చు. కాబట్టి ఇకపై తెలుగు అభిమానులందరూ తెలుగులోనే మాట్లాడుదాం, తెలుగులోనే ఆలోచించుదాం. తెలుగు నుడికై పోరాడుదాం. తెలుగు వాడుక భాషను కాపాడుకుందాం.

# దాశరథి జీవననాదం

తెలుగు సాహిత్యంలో జీవిత కథలు.. జీవన ప్రయాణాల చరిత్ర నిక్షిప్తాలు కొత్త కాదు. అతడు-ఆమె.. కాశీయాత్ర నుంచి దాశరథి 'జీవనయానం' వరకు సుసంపన్నమైన సాహితీ భాండాగారం తెలుగు జాతిది. దాశరథి రంగాచార్యులు ఆంధ్రదేశపు రాజకీయ, సాంఘిక, సామాజిక చరిత్రతో సమాంతరంగా పయనించి రచనలు చేసిన సాహితీ స్రష్ట. నాడు-నేడు పై అంశాలలో పది నవలలు పేర్కొంటే వాటిలో సగం దాశరథి రచనలే ఉంటాయి. మోదుగు పూలు, చిల్లర దేవుళ్లు వంటివి కొన్ని మాత్రమే.దాశరథి రంగాచార్యకు వేదం తెలుసు, జీవననాదం తెలుసు. అతని సోదరులు దాశరథి కృష్ణమాచార్యులు అక్షరాలతో అగ్నిధారలు కురిపించిన కవి. సినీగేయ రచయితగానూ సుప్రసిద్ధులు. తమ్ముడు దాశరథి రంగాచార్యులు ఆధ్యాత్మిక సాహితీ శిఖరంలా వెలిగారు. తెలుగు సాహిత్యాన్ని అన్ని ప్రక్రియలలో సుసంపన్నం చేశారు. 'పలికెడిది భాగవతమట పలికించెడు వాడు రామభద్రుడని' వినయంగా చెప్పుకొన్న పోతన మాదిరిగా అత్యంత వినయంతో 'నేను నాలుగు వేదాల వచనానువాదం- కేవలం భగవదనుగ్రహంతో (24-1-1998 నాటికి) పూర్తి చేశాను' అన్నారు రంగాచార్యులు. వేదం ఆయన ప్రాణం, జీవననాదం. తెలుగుజాతి (కాదు.. భారతీయ) సంస్కృతి. సంప్రదాయ జీవనాడి ఆధారం.'అన్ని వేదాల్లోనే ఉన్నాయిష' అన్న కన్యాశుల్కం వాక్కు అక్షర సత్యం. దాశరథి రంగాచార్యులు అక్షర నిధులతో రుజువు చేసిన వాస్తవం. 'ఈ మానవ జీవితం %-% సమాజ జీవితం %-% నాగరికత %-% సంస్కృతి అన్నీ వేదం నుంచి అవతరించినవే! జీవననాదం వేదం నుంచి ఆవిర్భవించింది' అని ఆయనే చెప్పుకున్నారు. వేదం మానవజాతికి వెలుగు ప్రసాదించింది. కనువిప్పు కలిగించింది. జీవననాదం వినిపించింది. జీవనాధారం చూపింది. జీవనసారం బోధించింది. దాశరథిగారి అక్షరరమ్యతను, జీవనానుభవాన్ని, జీవన సూత్రాల విస్తరణను ఈ చిన్న వ్యాసంలో వివరించడం సాధ్యం కాదు. ఆయనది సాహితీ వామనుని విశ్వరూప సందర్శనం. సాహిత్యంలో వేదానికి సంబంధించిన అతి సరళమైన వచనంతో వెలువడిన గ్రంథం 'వేదం జీవనాదం'.దాశరథి జ్ఞాన సంపాదన సూత్రం వేదం. ఈ రచనలో ఆయన చరిత్ర, పోరాటాలు, సామాజికంగా 'మనిషి'లో కలిగిన పరిణామాలు, మృత్యు పరిష్వంగనలు వంటి వాటితో పాటు స్త్రీ సాధికారత కోసం ప్రారంభమైన పోరాటాలు ఈనాటివి కావని, నాటి రామాయణ, మహాభారత కాలాల నుంచి ఉన్నాయనేది ఇతిహాసపు రుజువులతో వివరిస్తారు.ఇతిహాసాల చరిత్రలో మహిళా విముక్తి ఉద్యమాల గురించి ఆయన స్థాలీపులాకన్యాయంగా ఉదహరించారు. ఇందుకు ఉదాహరణలుగా- మహిష్మతి నగరాన్ని పరిపాలించిన నిషధుడు, విశ్వామిత్రుడు- మేనక, మమత, బృహస్పతి వృత్తాంతాలను ప్రస్తావిస్తారు. యవనాశ్వుడు అనే ఇక్ష్వాకు వంశరాజు గురించి వివరించే క్రమంలో మగవారి గర్భధారణ గురించి ఆశ్చర్యపోయే అంశాలను అత్యంత సరళంగా, స్పష్టంగా చెప్పారు.



కృత్రిమ సంతానం (టెస్ట్ ట్యూబ్ బేబీ) ఉదంతాన్ని ఐతిహాసిక ఆధారాలతో వివరించిన వైనం దాశరథి వేద విజ్ఞాన పటిమకు నిదర్శనం. ఏ ప్రక్రియ తీసుకున్నా ఆయన తనదైన ముద్రనే వేశారు. అక్షరాలకు భారతీయ ఆత్మతో కూడిన సంప్రదాయాత్మకమైన తాత్వికతనద్దిన ఆధ్యాత్మిక శీలి దాశరథి.దాశరథి రంగాచార్యులు తెలంగాణ స్వాతంత్ర్య పోరాట యోధుడు. కలం వీరుడు. 1928 ఆగస్టు 24న మహబూబ్ నగర్ జిల్లాలోని చిన్న గూడూరులో జన్మించారు. మార్క్సిజం, సంప్రదాయం భిన్న ధ్రువాలు. ఆ రెండింటి లక్ష్యం ఒకటే అయినా దారులు వేరని గ్రహించిన దాశరథి నూతన చక్షువులతో సంప్రదాయాన్ని మార్క్సిజం దృక్పథంతో, మార్క్సిజాన్ని మానవతాదృక్పథంతో అనుసృజన చేశారు. ఉద్యమకాలంలో భారత, రామాయణాలను వ్యతిరేకించినా, స్వాతంత్ర్యం సిద్ధించి ఉద్యమాల నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆయన దృక్పథంలో మార్పు వచ్చింది. నవలలు, కథలు, కవిత్వం, అనువాదాలు, వ్యాస సంకలనాలు వెలువరించారు. వేద సాహిత్యాన్ని, భారత, భాగవత, రామాయణాలను తమదైన శైలిలో రచించారు. ఆయనకు అనేక పురస్కారాలు లభించాయి. 2015 జూన్ 7న తన 86వ ఏట ఆయన మరణించారు. జాషువా అన్నట్టు 'కవియు మరణించె ఒక తార గగనమెక్కె'. ప్రజల నాలుకలపైన, సాహితీ సహృదయులు నిరంతరం స్మరించుకునే చిరస్మరణీయులు దాశరథి రంగాచార్యులు.

SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool |
Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com